దర్జాగా పేకాట దందా..!

చేతులు మారుతున్న లక్షల రూపాయలు
అందుబాటులో వడ్డీ వ్యాపారులు
అడ్డాగా పాత ఇండ్లు, మామిడి తోటలు

మోత్కూరు, జూన్ 1: గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పేకాట జోరుగా సాగుతున్నది. నిరుద్యోగులు కొందరు దీనిని వృత్తిగా ఎంచుకోగా ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, వ్యాపార వర్గాలకు చెందిన కొంతమంది పాత్రధారులుగా మారుతున్నారు. పోలీసుల నిఘా పెట్టక పోవడంతో ఈ దందా రోజు రోజుకూ పెరిగి పోతున్నదని ఆరోపిస్తున్నారు. ఫలితంగా లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని ప్రచారం జరుగుతున్నది. పేకాట దందా విచ్చలవిడిగా సాగుతున్నా పోలీసులు సరిగా స్పందించడం లేదన్నది చర్చనీయాంశంగా మారుతుంది. ఇదిలా ఉండగా పేకాట కేంద్రాల వద్ద మద్యం తోపాటు తిను బండారాలు కూడా అందుబాటులో ఉండడం గమనార్హం.

లక్షలకు లక్షలే..

పేకాట మూలంగా రోజుకు లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. ప్రతి ఆటకూ వేల చొప్పున పందెం పెరుగుతుండడంతో మొత్తంగా లక్షలు దాటుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఆటకు బానిసైన కొందరు కుటుంబాలను విచ్ఛిన్నం చేసుకున్న సందర్భాలున్నాయని తెలుస్తోంది. కాగా పరిస్థితులను బట్టి ఆట ఆడేందుకు పట్టణంలోని కొన్ని పాత ఇండ్లు, మండల పరిసర గ్రామాల్లో మామిడి తోటలను రహస్య స్థావరాలుగా చేసుకుని ఈ దందాను సాగిస్తున్న ఘటనలు ఉన్నాయి.

అందుబాటులో వడ్డీకి డబ్బులు..

పేకాటరాయుళ్ల అవసరాలను ఆసరాగా తీసుకున్న కొందరు రోజుల లెక్కన వడ్డీకి డబ్బులు ఇస్తున్నట్లు తెలుస్తోంది. అది కూడా ఆట ఆడే స్థలంలోనే డబ్బులను సమకూర్చడం గమనార్హం. సందర్భాలను బట్టి వాళ్లు తీసుకునే మొత్తానికి రూ.5 నుంచి రూ.10 చొప్పున మిత్తి తీసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతున్నది. అయితే కొన్ని సందర్భాల్లో ఆటగాళ్లు డబ్బులు పోగొట్టుకుంటే వారు మరలా డబ్బు కోసం అక్కడే ఉన్న వడ్డీ వ్యాపారుల వద్ద బంగారు ఆభరణాలు, వాహనాలు, ఇంటికి సంబంధించిన పత్రాలు కూడా తాకట్టు పెట్టిన ఘటనలు చోటు చేసుకున్నట్లు తెలుస్తున్నది.

పాత ఇండ్లు.. మామిడి తోటలే స్థావరాలు

మోత్కూరు పట్టణంతో పాటు సమీప వ్యవసాయ మామిడి తోటలు అడ్డాలు చేసుకుని పేకాడుతున్నట్లు తెలుస్తోంది. మండలంలోని దాచారం, బుజిలాపురం, ముశిపట్ల, పాటిమట్ల క్రాస్ రోడ్డు సమీపంలో వ్యవసాయ క్షేత్రాల్లో తోటలను ఎంచుకొని ఈ దందా సాగుస్తున్నట్లు చెబుతున్నారు. ఆరు నుంచి పది మంది వరకు ఒక ట్రూపుగా ఏర్పడి ఐదారు బృందాలు ఒకే ప్రాంతంలో పేకాడుతారని సమాచారం.

చర్యలేవి...

మోత్కూరు పట్టణంతో పాటు సమీప ప్రాంతాల్లో పేకాట జోరుగా సాగుతున్నా పోలీసులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తున్నది. పేకాట స్థావరాల సమాచారం కొందరు పోలీసులకు తెలిసినా పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల మోత్కూరు పట్టణంలోని ఓ ఇంట్లో పేకాడుతున్న సమాచారాన్ని ఓ వ్యక్తి పదిసార్లు ఫోన్ చేసి చెప్తే గాని పోలీసులు స్పందించలేదని వాపోయాడు. ఎట్టకేలకు పీఎస్ఐ నేతృత్వంలో పోలీసులు దాడి చేయడంతో రూ.32 వేలతో పాటు ఎనిమిది సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. గతంలో అయితే పేకాడుతున్న వారికి ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ వాహనం రాకపోకల సమాచారం ఇచ్చే వారనే ప్రచారం ఉన్నది. ఈ నేపథ్యంలో ఎన్నో కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్న పేకాటను నియంత్రించేలా జిల్లా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆలేరులో పనిచేయని ఆధార్ సెంటర్

నియోజకవర్గ కేంద్రంలో విద్యార్థులకు తప్పని తిప్పలు
ఆధార్ సౌకర్యం కోసం భువనగిరికి వెళ్లాల్సిందే..
మొరాయిస్తున్న సెంటర్

ఆలేరు టౌన్, జూన్ 1 : నేడు ప్రతి మనిషి జీవనం ఆధార్‌తోనే ముడిపడి ఉంది. ఏ ప్రభుత్వ పథకం కావాలన్నా, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల కోసం ఆధారే ఆధారమైంది. నియోజక వర్గంలోని ఆలేరు మండలం కేంద్రం అయినప్పటికీ అరకొర సౌకర్యాలతో ప్రజలు జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఆలేరు పోస్టాఫీసులో ప్రభుత్వం ఆధార్ సెంటర్‌ను ప్రారంభించింది. ప్రజలు అనునిత్యం ఆధార్ అప్డేట్, అడ్రస్ చేంజ్, డేటాబర్త్ కరెక్షన్ కోసం మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి తరలి వస్తుంటారు. గత పదిహేను రోజులుగా ఆధార్ సెంటర్ పనిచేయ కపోవడంతో విద్యార్థులు, యువకులు, వివిధ పనుల నిమిత్తం వచ్చి వెనుతిరిగి పోవాల్సిన పరిస్థితి దాపురించిందని ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు మాత్రం సర్వర్ పని చేయడం లేదని చెప్పి, అత్యవసరమైతే భువనగిరికి వెళ్లమని చెప్పి ఉచిత సలహాలు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఆలేరులో ఆధార్ సెంటర్ కోసం పట్టించు కునే నాథుడే కరు వయ్యాడని ప్రజలు వాపోతున్నారు. పలు మార్లు ఆధా ర్ సెంటర్ మొరాయిస్తుంటే శాశ్వత పరిష్కారం చూపక పోవడం పాలకుల, అధికారుల పని తీరుకు నిదర్శనమని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఆధార్ సెంటర్‌ను ఎత్తేయడంతో ప్రజలకు ఇబ్బందులు ఎక్కువయ్యాయి. వెంటనే ఎమ్మెల్యే స్పం దించి ప్రజలకు ఆధార్ సెంటర్ సేవలను అందుబా టులోకి తేవాలని కోరుతున్నారు.

ఆలేరు పోస్టాఫీసులో పనిచేయని ఆధార్ సెంటర్

సమస్య పరిష్కరించాలి

నెట్‌వర్క్ ప్రాబ్లమ్స్‌తో ఆధార్ సెంటర్ గత 15 రోజులుగా పని చేయడం లేదు. నల్లగొండ జిల్లా నుంచి వచ్చి సమస్య పరిష్కరించాలని తెలిపారు.

భూపాల్‌రెడ్డి (సబ్ పోస్టుమాస్టర్, ఆలేరు)

భువనగిరికి వెళ్లమని చెప్తున్నారు

ఆధార్ అప్డేట్ కోసం రోజూ ఆధార్ సెంటర్ కోసం వెళుతున్నాను. అధికారులు అత్యవస రమైతే భువనగిరికి వెళ్లమని సూచిస్తున్నారు. కాలేజీలో ఆధార్ అప్డేట్ అడుగు తున్నారు. ఆలేరులో ఆధార్ సెంటర్ పనిచేయ కపోవడం దారుణమని భార్గవి ఆరోపిస్తున్నారు.

గొట్టి పాముల భార్గవి (బీసీ కాలనీ, ఆలేరు)

మూడు నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు

భూదాన్ పోచంపల్లి, జూన్ 1 : ఈ నెల 3వ తేదీ నుంచి 17 వరకు మండలంలోని ఆయా గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 3న మెహర్‌నగర్, జగత్ పల్లి, 4న రేవనపల్లి, జలాల్‌పూర్, 5న జిబ్లక్‌పల్లి, పెద్ద రావులపల్లి, 6న కప్రాయపల్లి, హైదర్‌పూర్, 9న కనుముకుల, అలీనగర్, 10న దంతూరు, గౌస్కొండ, 11న ఇం ద్రియాల, జూలూరు, 12న అబ్దుల్లానగర్, ముక్తాపూర్, ధర్మారెడ్డి పల్లి, 13న పిలాయిపల్లి, భీమనపల్లి, 16న దేశ్‌ముఖి, వంకమామిడి, 17న పోచంపల్లి, రామలింగంపల్లి గ్రామాల్లో భూసమస్యల పరిష్కారం కోసం సదస్సులు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. రైతులు, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వంద రోజుల కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్

మోత్కూరు, జూన్ 1: మున్సిపల్ వంద రోజుల కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని మున్సిపల్ కమిషనర్ సతీష్‌కు మార్ కోరారు. ఆదివారం కార్యా లయంలో మున్సిపల్ ఉద్యోగుల సమీక్ష సమావేశంలో మాట్లాడారు. నేటి నుంచి సెప్టెంబర్ 10 వ తేదీ వరకు వంద రోజుల పాటు మున్సి పాలిటీ పరిధిలోని పలు వార్డులో పారిశుధ్యం, నాలాల శుభ్రం, ఇంకుడు గుంతలు, పాడైన రహదారుల మరమ్మతులు, పిచ్చి మొక్కల తొలగింపు, శిథిలావస్థలో ఉన్న భవనాల గుర్తింపు, మంచి నీటి ట్యాంకుల శుభ్రత, దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయడం, తడి పొడి చెత్త సేకరణ వంటి పనులు చేపట్ట నున్నట్లు తెలిపారు.ఆయా వార్డుల్లో ప్రజ ల సహకారం తీసుకొని సమస్యల పరి ష్కారానికి కృషి చేయాలన్నారు. మున్సి పల్ మేనేజర్ ప్రభాకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ శ్రవణ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

సునీతామహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం),జూన్ 1: మండలంలోని పల్లెపహాడ్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి పెంటయ్య తల్లి ఐలమ్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా గ్రామానికి చెందిన చెన్నూరి నర్సింహ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆమె వెంట బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాలే మల్లేశం, పర్శరాములు, నర్సింహ్మ, సురేందర్, కనకయ్య, మహేశ్ తదితరులున్నారు.

ఆత్మకూరు(ఎం) పల్లెపహాడ్‌లో మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ప్రభుత్వ మాజీ విప్ సునీతామహేందర్‌రెడ్డి

లక్ష్మీ పుష్కరిణి ఔట్ సోర్సింగ్ సిబ్బంది సస్పెండ్

యాదగిరిగుట్ట గోశాలలో పశుగ్రాసాన్ని పరిశీలిస్తున్న ఈవో వెంకట్రావ్

యాదగిరిగుట్ట, జూన్ 1: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి కొండకింద లక్ష్మీపుష్కరిణిలో విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది బూడిద వెంకటేశ్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ఆలయ ఈవో వెంకట్రావ్ తెలిపారు. కొండకింద లక్ష్మీపుష్కరిణిని పరిశీలించగా నీళ్లు అపరిశుభ్రంగా, పచ్చరంగుతో ఉండడం గమనించి, నిర్వహణ లోపమేనని నిర్ధారించి అక్కడ విధుల్లో ఉన్న ఔట్ సోర్సింగ్‌ను విధుల నుంచి తొలగించామన్నారు. ఆదివారం స్వామివారి ఆలయ పరిసరాలను పరిశీలించారు. గోశాలలో ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు, గోవులకు అందజేసే దాణా, గోగ్రాసం నాణ్యతను పరిశీలించారు. కొండకింద అద్దెగదులు పరిశీలించి ప్లాస్టరింగ్, వాటర్ లీకేజీ సమస్యలు వెంటనే పునరుద్ధరించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కొండ కింద పారిశుధ్య పనులు పరిశీలించి అక్కడక్కడా అపరిశుభ్రంతో ఉండగా సంబంధిత అధికారులను మందలించారు. కల్యాణ కట్టను క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. కొండపైన మాఢవీధులు, క్యూలు, క్యూ కాంప్లెక్స్‌లోకి వెళ్లి మంచినీటి సదుపాయాలు, ఫ్యాన్లు, ఏసీల పనితీరును పరిశీలించారు. క్యూలోని భక్తులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో డీఈవో దోర్బల భాస్కర్‌శర్మ, సివిల్ విభాగం ఈఈ దయాకర్‌రెడ్డి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

అంబులెన్స్ లేక అవస్థలు

ఇబ్బందులు పడుతున్న రాజాపేట మండల ప్రజలు
పాలకులు చొరవ చూపాలని ప్రజల వినతి

రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

రాజాపేట, జూన్ 1 : మూడు జిల్లాల సరిహద్దులోని మారుమూల మండల వాసులకు 108 సేవలు అందుబాటులో లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. రాజాపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 23 గ్రామ పంచాయతీలున్నాయి. ఈ గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రతినిత్యం వైద్య కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తుంటారు. అలాంటి ప్రజలకు అత్యవసర వైద్య సౌకర్యం కావాల్సి వస్తే 108 అంబులెన్స్ సౌకర్యం లేదు. 108 అవసరం ఉంటే 30 కి.మీ. దూరంలో ఉన్న ఆలేరు లేదా, యాదగిరిగుట్ట అంబులెన్స్‌ను ఆశ్రయించాల్సి వస్తుంది. ఒక వేళ అవి కూడా అందుబాటులో లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చేసేది లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. 40 కి.మీ. దూరంలో ఉన్న భువనగిరి ఏరియా దవాఖానకు తరలించాలంటే ఆర్థిక భారంతో పాటు సమయానికి చేరుకోలేక ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పాలకులు ప్రత్యేక చొరవ తీసుకొని మారుమూల మండలానికి అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గాలి మిషిన్ వర్కర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

తీర్మానం చేస్తున్న గాలి మిషిన్ ఓనర్స్ అండ్ వర్కర్స్

సూర్యాపేటటౌన్, జూన్ 1: టైర్‌కు పంక్చర్ వేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు తీవ్ర గాయాలపాలై సూర్యాపేట జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలి మిషిన్ వర్కర్‌ను ఆదుకోవాలని తెలంగాణ టైర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ బాబా, గౌరవాధ్యక్షులు పెద్ది బాలకృష్ణ కోరారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలో గాలి మిషిన్‌లను బంద్ చేసి ప్రమాదం బారిన పడిన వర్కర్ కుందన్‌కుమార్‌కు ఆర్థిక సాయం చేసేందుకు తీర్మానించుకుని మాట్లాడారు. గాలి మిషిన్ ఓనర్లు, వర్కర్లకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆరోగ్య భద్రతా పథకాలు లేకపోవడంతో ప్రమాదవశాత్తు గాయాలపాలైతే ఆర్థికంగా కుంగిపోవాల్సి వస్తుందన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు గాయాలపాలై చికిత్స పొందుతున్న కుందన్‌కుమార్‌కు ప్రతి గాలిమిషిన్ ఓనర్ ఆర్థిక సాయాన్నిఅందించేందుకు సహకరించాలని కోరారు. డేవిడ్, నాగయ్య, పాషా, వెంకటేష్, జీవన్, సుభాని, శంషుద్దీన్, జమాల్, ఎల్లయ్య, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనం నిర్మాణ స్థలాన్ని కాపాడాలి

జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేశ్

మోత్కూరు, జూన్ 1: మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని రాయగిరి ప్రధాన రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని కాపాడాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేశ్ కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్‌కు వినతి అందజేసి మాట్లాడారు. అంబేద్కర్ భవన నిర్మాణం కోసం గత ప్రభుత్వం రూ.50లక్షల నిధు లు మంజూరు చేసి భూమి పూజ పనులు చేసిందన్నారు. దళిత సంఘాల పోరాటంతో ఈ భూమిని ఇతరుల నుంచి సంరక్షించి ప్రజలందరి ప్రయోజనాల కోసం భవన నిర్మాణానికి కేటాయిస్తే ఎఫ్‌టీ ఎల్ పరిధిలో ఉందని కొంతమంది స్వార్థ రాజకీయాల వల్ల పనులు ఆగిపోయాయ న్నా రు. ప్రభుత్వ భూమిలో నుంచి రియల్ వ్యా పారుల ప్రయోజనం కోసం సదరు స్థలంలో నుంచి మురికి కాల్వను నిర్మించొద్దని కోరారు. మున్సిపల్ అధికారులు తక్షణమే పనులను నిలిపి వేసి పట్టణ ప్రజల ఆత్మగౌర వాన్ని కాపాడాలని కోరారు.

భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో మురికి కాల్వను పరిశీలిస్తున్న తిరుమలేశ్

రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

నూతనకల్, జూన్ 1 : మండల కేంద్రంలోని సహకార పరపతి సంఘం కార్యాలయంలో రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండ ల వ్యవసాయ శాఖ అధికారి మురళీబాబు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. రైతులు జీలుగ విత్తనాల కోసం పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ అందించాలన్నారు. ఏఈవోలు భవ్య, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

మునగాల, జూన్ 1: మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో నేటి నుంచి సబ్సిడీపై పచ్చిరొట్ట జీలుగ విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు ఏవో బుంగ రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి 60 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు వచ్చినట్లు చెప్పారు. సబ్సిడీ 50 శాతం పోను 30 కేజీల బస్తా రూ. 2,137.50 చెల్లించాలని సూచించారు.

ఎమ్మెల్యే సామేల్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

నూతనకల్, జూన్ 1 : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాస శంకర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. తుంగతుర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు 51 వేల భారీ మెజారిటీతో ఏ ఎమ్మెల్యే గెలువలేదన్నారు.

జార్జి మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు

కోదాడ రూరల్, జూన్ 1: తెలంగాణ ఉద్యమకారుడు, రచయిత, బహుముఖ ప్రజ్ఞాశాలి, విశ్రాంత ఉపాధ్యాయులు బచ్చలకూరి జార్జి మృతి బీఆర్ఎస్ పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణ పరిధి తమ్మరలో జార్జి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడారు. అనంతరం జార్జి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. పట్టణ అధ్యక్షులు ఎస్‌కే నయీం, కర్ల సుందర్‌బాబు, కనగాల శ్రీధర్, కోదాటి కృష్ణయ్య, గుండె రాజేష్, సుంకర అబిధర్‌నాయుడు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

అర్జంటుగా కావలెను
Part time/full time jobs PMCCS SVE ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. అర్హత:Inter/Degree, Cont:9010925134, 8688689268.
NLG_329463

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

నలుగురికి రాష్ట్ర స్థాయి పోలీసు సేవా పతకాలు

సూర్యాపేటటౌన్, జూన్ 1 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డులకు సూర్యాపేట జిల్లా పోలీసులు ఎంపికయ్యారు. పి.సాగర్‌రావు (హెడ్ కానిస్టేబుల్, కోదాడ టౌన్ పీఎస్), వి.వెంకటరమణ (హెడ్ కానిస్టేబుల్, కోదాడ టౌన్ పీఎస్), సీహెచ్.లింగయ్య(ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, సూర్యాపేట జిల్లా ఆర్మ్‌డ్ విభాగం), ఎం.నాగమోహన్(ఏఆర్ కానిస్టేబుల్, సూర్యాపేట జిల్లా ఆర్మ్‌డ్ పోలీసు విభాగం)లు పోలీసు సేవా పథకాలకు ఎంపికయ్యారు. జిల్లా ఎస్పీ నరసింహ అభినందనలు తెలిపారు.

పర్యావరణ సదస్సును విజయవంతం చేయాలి

గరిడేపల్లి, జూన్ 1 : అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన 5న హుజూర్‌నగర్ టౌన్‌హాల్‌లో జరిగే సదస్సును విజయవంతం చేయాలని ప్రజా చైతన్య వ్యవస్థాపకులు, గరిడేపల్లికి చెందిన బాదె నర్సయ్య కోరారు. ముఖ్య అతిథులుగా ఆర్డీవో శ్రీనివాసులు, సీఐ చరమందరాజు హాజరు కానున్నారని చెప్పారు. పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో

రాష్ట్రస్థాయి మీడియా సదస్సు

బీబీనగర్, జూన్ 1 : బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మీడియా సదస్సు నిర్వహిస్తున్నామని బ్రహ్మకుమారీస్ మీడియా వింగ్ వైస్ చైర్‌పర్సన్ సరళ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని బ్రహ్మకుమారీస్ సైలెన్స్ రిట్రీట్ సెంటలో జూన్ 8న ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు సామాజిక శాంతి, ఐక్యతను పెంపొందించడంలో మీడియం పాత్ర అనే అంశంపై సదస్సుతో పాటు చర్చా కార్యక్రమం ఉంటుందన్నారు. మీడియా ప్రతినిధులకు వృత్తి నైపుణ్యాలు, ఒత్తిళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే మెళకువలు, మానసిక–శారీరక ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై జాతీయస్థాయి పాత్రికేయ నిపుణులు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యుడు యు.లక్ష్మణ్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్యక్షుడు ఎల్. వేణుగోపాల నాయుడు ప్రత్యేక అతిథులుగా హాజరవుతారన్నారు. మీడియారంగ ప్రతినిధులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9550864367,9010215102, 9010161616 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

సామాజిక శాంతి,ఐక్యత పెంపొందించడంలో మీడియా పాత్ర అనే అంశంపై చర్చాకార్యక్రమం
8న బ్రహ్మకుమారీస్ సైలెన్స్ రిట్రీట్ సెంటర్‌లో సెమినార్

'రజాకార్, పుష్ప-2 సినిమాలకు అవార్డులు సరికాదు'

నేరేడుచర్ల, జూన్ 1: విద్వేషం విరజిమ్మిన సినిమాలకు గద్దర్ అవార్డు ఇవ్వడం సరికాదని బీసీ హక్కల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయనాయుడు విమర్శించారు. ఆదివారం స్థానిక శ్రీకాంతచారి భవన్‌లో మాట్లాడారు. అడవి తల్లి కోసం తన ఆటాపాటను అంకితం చేసిన మహనీయుడు గద్దర్ అని అన్నారు. అలాంటిది ఆయన పేరుతో ఏర్పాటు చేసిన స్మారక అవార్డును అడవిని ధ్వంసం చేసే ఎర్రచందనం పాత్రకు ఇవ్వడం గద్దర్‌ను అవమానించడమేనన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించి అవమానపరిచిన రజాకార్ చిత్రానికి ఉత్తమ వారసత్వ సినిమా అవార్డు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ఉన్నారు.